# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 287 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 8 జనవరి 2026


## మిరప రైతులకు భరోసా

ఇ-క్రాప్ వంద శాతం అమలుకు చర్యలు

మిర్చి సీజన్‌పై ముందస్తు సమీక్ష సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు - మిగతా3లో



## రష్యా నుంచి భారత్‌కు.. రూ.15 లక్షల కోట్ల చమురు దిగుమతి

- దిగుమతి చేసుకున్న మొత్తం శిలాజ ఇంధనాల విలువ 162.5 బిలియన్ యూరోలుగా ఉంది
- ఈ మేరకు ఐరోపా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ఎయిర్ వెల్లడి
- యుద్ధం మొదలైన ఏడాది నుంచి ప్రపంచ దేశాలకు చమురు అమ్మడం ద్వారా రష్యా ఒక ట్రిలియన్ యూరోల ఆదాయాన్ని పొందిందని అంచనా

## నీళ్లపై రాజకీయాలు చేయొద్దు




- గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదు
- "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు
- అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి

**పోలవరం**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నా. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు. భావోద్వేగాలతో - మిగతా3లో

## నాడు ఇందిరమ్మ ధైర్యం నేడు మోదీ భయం



- 'తేడా గమనించండి సార్' అంటూ రాహుల్ ఫైర్!
- ట్రంప్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- 'సార్, ప్లీజ్ మిమ్మల్ని కలవొచ్చా' అని మోదీ అడిగారట
- పాత వీడియోతో ప్రధానిపై రాహుల్ విమర్శలు
- పన్నుల మోత, అపాచీ లేట్
- ట్రంప్ కేవలం మాటలతోనే కాదు, చేతల్లోనూ భారత్‌పై కఠినంగా ఉన్నారు



## కుక్కలు కరిచే మూడ్‌లో ఉన్నాయని ముందే ఎవరూ ఊహించలేరు

- వీధి కుక్కల వివాదంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- అటు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రైల్వేస్టేషన్లలో కుక్కకాటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబర్ 7న కీలక ఆదేశాలు జారీ
- ఏ కారణం చేతనైనా మళ్లీ వాటిని పట్టుకున్న ప్రదేశంలోనే వదిలేయొద్దు

## సాగులో వైవిధ్యం.. భూమికి రక్షణ కవచం

- రైతుల ఆదాయం పెంచాలి
- అటవీ, ఉద్యాన శాఖ సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం
- భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి
- పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షించుకోవచ్చు



**అమరావతి**

విభిన్న రకాల పంటల సాగుకు రైతులను ప్రోత్సహించి వారికి ఆదాయం పెంచాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. బుధవారం ఆయన అటవీ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యాన సాగులో వైవిధ్యండ భూమికి రక్షణ కవచం లాంటిది. 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం. భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణా న్ని రక్షించుకోవచ్చని తెలిపారు. 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా - మిగతా3లో



పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు

## భూములు ఇస్తే తప్పేంటి?

- "అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం.
- ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయి
- పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నాం
- మంత్రి నారా లోకేశ్



## నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్

- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు
- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మోదీ ఫోన్ కాల్
- భారత్, ఇజ్రాయెల్ సంబంధాల గురించి చర్చలు
- నెతన్యాహు, ఇజ్రాయెల్ వాసులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన భారత ప్రధాని

## ఎక్కడో కూర్చొని... ఉచిత సలహాలు ఇస్తుంటారు

- విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు
- తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయి
- కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదు



# వైసీపీలో అమలాపురం ఫైట్



**కాకినాడ :** సాధారణంగా ఎన్నికలు దగ్గరపడుతుండడంతో సీట్లు దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతుంటారు.. దానికోసం ప్రచార అస్త్రాలతోపాటు ప్రజలతో మమేకమవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం.. అధినేతలను, ముఖ్యనేతలను కలుసుకుని తన గుర్తింపును పదిలపరచుకోవడం వంటివి చూస్తుంటాం.. కానీ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ సీపీలో పరిస్థితి దీనికి భిన్నంగా మారింది.. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల కాలం ఉన్నా వైసీపీ నాయకులు వైసీపీ అసెంబ్లీ సీటు కోసం నానా హైరానా పడుతున్నారు.. బరిలో మేమున్నామంటే మేమున్నామంటూ నియోజకవర్గ సమన్వయ కర్తతో సంబంధం లేకుండా ఎవరికివారు తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకునేందుకు వీర ప్రయత్నాలు చేస్తున్నారు.. 2012 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర పరాజయం తరువాత చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. ఇదే తీరు అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలోకూడా కనిపించింది.. అయితే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్పు తరువాత అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది.. అమలాపురం నియోజకవర్గంలో తిరుగులేని పాత్ర పోషించిన మాజీ మంత్రి విశ్వరూప్ నియోజకవర్గానికి దూరమవ్వడం.. ఆయన కుమారుడు శ్రీకాంత్ నాయకత్వాన్ని అంగీకరించని కొందరు పార్టీ నేతలు పక్కచూపులు చూడడం.. మొత్తం మీద నియోజకవర్గంలో వైసీపీ ఐక్యతా రాగం బీటలువారి రిజర్వుడు కేటగిరిలో ఉన్న కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలో ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ అసహనం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయముందని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.. అంటే అమలాపురం వైసీపీలో సీటు కోసం హీటు పెరిగిందా అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.. అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ఇటీవల కాలంలో తన స్పీడు పెంచారు.. మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కకపోవడంతో నియోజకవర్గానికి చాలా కాలం దూరమయ్యారు.. అయితే ఎన్నికల సమయంలో మాత్రం అడపా దడపా ప్రచారంలో పాల్గొన్న అనురాధ మొత్తం మీద సీఈసీ సభ్యురాలిగా పదవిని తెచ్చుకోగలిగారు. దీంతో అప్పటి నుంచి స్పీడు పెంచిన అనురాధ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.. ఓ పక్క పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ప్రత్యేకంగా తన వర్గంతో పరామర్శల నుంచి పలుకరింపుల వరకు ఒక్క రోజులో అనేక చోట్ల చుట్టేస్తున్నారు.. అంతటితో ఆగక సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎంపీ అనురాధ వెంట నడుస్తున్నవారిలో ఎక్కవ మంది గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గమే ఉండడం కనిపిస్తోంది.. ఉప్పలగుప్తంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో మాజీ మంత్రి విశ్వరూప్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఎమ్మెల్సీలు ఫోటోలు లేకుండానే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అక్కడి వారు చింతా అనురాధా నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు చెప్పకనే చెప్పినట్లయ్యింది.. గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించే వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తరచూ కలవడం, ఇటీవల జరిగిన జగన్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎప్పటిలానే కనిపించినా ఈ ఏడాది అయితే మరింత జోరు పెంచినట్లు కనిపిస్తోంది.. అయితే గత కొన్ని నెలలుగా ఒకప్పుడు మాజీ మంత్రి విశ్వరూప్ అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిలో కొంత మంది రమణారావు వెంట కనిపిస్తున్నారు.. జగన్ అజెండాతో కొంత మంది పార్టీ యువత చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడంతోపాటు ఆ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఉనికిని చాటుకునేందుకు మరింత స్పీడు పెంచినట్లు కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ అనురాధ, రమణారావు పలు కార్యక్రమాలకు కలిసి పాల్గొనడం ఆ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇంచార్జ శ్రీకాంత్ కానీ, ఇతర ముఖ్యనేతలు కనిపించకపోవడంపై చర్చ సాగుతోంది..నియోజకవర్గంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గంలో చాలా మంది పక్కచూపులు చూడడం ఇంతకాలం అసంతృప్తితోనే ఆయన వెంట నడిచారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. ఓటమి తరువాత అందులోనూ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాద్యతల మార్పు తరువాత వర్గీయులకు వంక దొరికిందా అన్న చర్చ జరుగుతోంది.. ఇటీవల ప్రకటించిన పార్టీ పదవుల్లో ఆశపడి భంగపడ్డ వారు, అధికారంలో ఉన్నప్పుడు తమకేమీ ఉపయోగపడలేదన్న అసంతృప్తితోనే దూరమవుతున్నట్లు కొందరు చెబుతున్నట్లు తెలుస్తోంది.. అయితే ముఖ్య అనుచరగణంలో కొందరు మాత్రం విశ్వరూప్ వెంటే ఉండగా విశ్వరూప్ స్థానికంగా పెద్దగా ఉండకపోవడంతో వారు ఇటీవలకాలంలో సైలెంట్ అవుతున్నారు.. ఇక తప్పక నియోజకవర్గ ఇంచార్జ శ్రీకాంత్ పిలుస్తున్నప్పుడు వెళ్లి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. రాబోయే ఎన్నికల పండుగ కోసం ఎదురు చూస్తున్న కొందరు వైసీపీ నాయకులు ముందే కూసిన కోయిల చందంగా ప్రచారార్భాటాలతో దూసుకుపోతుండగా మీరు కోనసీమకు మళ్లీ రావాలంటూ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుకు కొందరు వైసీపీ నాయకులు స్వాగతం పలుకుతున్నారని తెలుస్తోంది.. సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై విరుచుకుపడుతున్న బొజ్జా ఐశ్వర్యకు వైసీపీ బెర్త్ ఖాయం అంటూ మరికొందరు జోష్యం చెప్పడం నియోజకవర్గంలో కనిపిస్తోంది.. ఎన్నికలకు చాలా సమయం ఉన్నా మొత్తం మీద అమలాపురం వైసీపీలో మాత్రం సీట్ కోసం హీట్ కనిపిస్తోంది..

# శీతాకాల సమావేశాలెప్పుడు?



**విజయవాడ :** చట్టసభల్లో బలమైన వాణిని వినిపించేందుకు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. అంటే శాసనసభ, శాసనమండలి అన్నమాట. అయితే ఏపీలో మాత్రం చట్టసభల్లో సీరియస్ నెస్ లేదు. రకరకాల కారణాలు చెప్పి సభ్యులు సభకు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో శాసనసభకు రామని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. సాధారణంగా ప్రతిపక్షం ఉంటేనే శాసనసభకు ఒక ప్రత్యేకత వస్తుంది. అక్కడ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ప్రజాభిప్రాయం కూడా ప్రతిపక్షం ద్వారా వ్యక్తం అవుతుంది. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో ప్రతిపక్షం అంటూ లేకుండా పోయింది. కేవలం 11 అసెంబ్లీ సీట్లు రావడంతో టెక్నికల్ గా ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా రాలేదు. రాజకీయ ఉద్దేశ్యంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నారు. అయితే గతంలో ఇదే టెక్నికల్ ఇష్యూపై మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయనే ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు దానిని అధిగమించి.అయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాయి. పొరుగున దాయాది రాష్ట్రమైన తెలంగాణలో సైతం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ఏపీలో మాత్రం సమావేశాలు జరగలేదు. సాధారణంగా నవంబర్ నుంచి జనవరి వరకు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. కానీ ఎందుకో ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. జనవరి రెండో వారంలో సమావేశాలు ఉంటాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. స్పీకర్ నుంచి కానీ.. డిప్యూటీ స్పీకర్ నుంచి కానీ ఎటువంటి స్పష్టత లేదు. ఈనెల 18 వరకు ఎలాగూ సంక్రాంతి సెలవులు కొనసాగుతాయి. సమావేశాలు పెట్టడం కుదరదు కూడా. అయితే 25 లోగా సమావేశాలు నిర్వహిస్తారని? ఐదు నుంచి ఆరు రోజులు కొనసాగిస్తారని తెలుస్తోంది.గతంలో శాసనసభ అంటే ఒక గౌరవభావంతో చూసేవారు. ఏడాదికి మూడు నుంచి నాలుగు సార్లు శాసనసభ సమావేశాలు జరిగేవి. వేసవి కాల సమావేశాలు, వర్షాకాల సమావేశాలు, చివరిసారిగా శీతాకాల సమావేశాలు జరిపేవారు. అత్యవసర తీర్మానాల కోసం? అత్యవసర సమావేశాలు కూడా నిర్వహించేవారు. కానీ ఎప్పుడైతే అసెంబ్లీకి ప్రతిపక్షం బహిష్కరిస్తుందో.. ఆ సీరియస్ నెస్ తగ్గుతూ వస్తోంది. ఇప్పుడు కూడా వైసిపి బహిష్కరించడంతో శాసనసభకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోతోంది. అందుకే సీఎం చంద్రబాబు సొంత పార్టీ ఎమ్మెల్యేలను సైతం ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు. అయితే ప్రతిపక్షం లేనిదే శాసనసభకు అంత హుందాతనం రాదు. బహుశా ఆ కారణంతోనే శాసనసభ సమావేశాల విషయంలో సరైన నిర్ణయాలు రాలేదని తెలుస్తోంది.

# రాజకీయాలకు విష్ణుకుమార్ రాజు గుడ్ బై

**విశాఖపట్టణం :** బిజెపిలోఆయన సీనియర్ మోస్ట్ లీడర్. మొన్నటి ఎన్నికల్లో గెలిచేసరికి మంత్రి పదవి వస్తుందని భావించారు. పాత తరం బిజెపి నాయకుడు కావడంతో ఇట్టే అవకాశం ఇస్తారని అంచనా వేశారు. ఆపై చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో తనకి పదవి తప్పదని నమ్మకం పెట్టుకున్నారు. అయితే వివిధ సమీకరణలో భాగంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. బిజెపిలో సైతం తగినంత ప్రాధాన్యం లేదు. అందుకే వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బిజెపిలో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఎవరు ఆ నేత? అంటే విష్ణుకుమార్ రాజు. విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే2014 ఎన్నికల్లో గెలిచారు విష్ణుకుమార్ రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి. అప్పట్లో కూడా టిడిపి అధికారంలోకి వచ్చింది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో చేరింది. అప్పుడు కూడా రెండు మంత్రి పదవులు వచ్చాయి. ఒకటి కామినేని శ్రీనివాస్ కు ఇచ్చారు. ఇంకొకటి మాణిక్యాలరావు దక్కించుకున్నారు. విష్ణుకుమార్ రాజు శాసనసభ పక్ష నేతగా ఉండేవారు. అయితే టిడిపి భాగస్వామ్య పక్షంగా బిజెపి వ్యవహరించేది. చంద్రబాబు నాయకత్వాన్ని విష్ణుకుమార్ రాజు సమర్ధించేవారు. 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయింది తెలుగుదేశం. ఆ సమయంలో కూడా చంద్రబాబు పట్ల గౌరవం గానే ఉండేవారు విష్ణుకుమార్ రాజు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది బీజేపీ నేతలు చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రకటనలు చేసేవారు. ఆ సమయంలో సైతం విష్ణుకుమార్ రాజు చంద్రబాబుకు అనుకూలంగానే ప్రకటనలు చేసేవారు. 2024 ఎన్నికల్లో పొత్తు కుదరడం, టిడిపి కూటమి గెలవడంతో తనకు తప్పకుండా మంత్రి పదవి దక్కుతుందని ఆశలు పెట్టుకున్నారు విష్ణుకుమార్ రాజు. అయితే అటువంటిదేమీ లేకపోవడంతో తీవ్ర ఆవేదనతో ఉన్నారటభారతీయ జనతా పార్టీలో సైతం విష్ణుకుమార్ రాజుకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. అది ఆయనకు ఇబ్బందికరంగా మారింది. ఒకానొక దశలో బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి విష్ణుకుమార్ రాజు పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇప్పుడు పార్టీలో సైతం పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం.. విశాఖకు వస్తున్న మెరుగైన ప్రాజెక్టులన్నీ ఇతర ప్రాంతాలకు పరిమితం కావడంతో ప్రజల నుంచి ఓ రకమైన అసంతృప్తి స్వరం వినిపిస్తోంది. అనుకున్నది సాధించలేకపోతున్నానన్న ఆవేదన ఆయనలో ఉంది. అందుకే 2029 ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్తానని అనుచరుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. అయితే తన కుమార్తెను రంగంలోకి దించేందుకు రాజుగారు అలా మాట్లాడుతున్నారని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## కేడర్ ఎవరూ భయపడొద్దు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

**అక్రమ కేసులు, వేధింపులపై పార్టీ తరపున న్యాయ సహాయం అందిస్తాం.**
**వైయస్ జగన్ హామీ..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ – ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా –:– నల్లజర్ల పోలీసు బాధితులు బుధవారం వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఘటననంతర పరిణామాలను వైయస్ జగన్ కు బాధితులు వివరించారు. పోలీసులు తమను బెదిరించడం, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, నడిరోడ్డుపై నడిపించిన తీరును కార్యకర్తలు వైఎస్ జగన్ తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో వైఎస్ జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ వారికి దిశా నిర్దేశం చేస్తూ కేడర్ ఎవరూ భయపడొద్దు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అక్రమ కేసులు, వేధింపులపై పార్టీ తరపున న్యాయ సహాయం అందిస్తాం. చట్టాన్ని చేతిలోకి తీసుకుని పోలీసులు వ్యవహరించిన తీరు కరెక్ట్ కాదు. అక్రమ కేసులు పెట్టిన వారు భవిష్యత్‌లో చట్టప్రకారం తప్పకుండా శిక్ష అనుభవిస్తారని వైయస్ జగన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఆయన ఫ్లెక్సీ వద్ద పొట్టేలు బలి ఇచ్చారంటూ వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన సంగతి తెలిసిందే. అనంతరం వారిపై దారుణంగా కొట్టిన పోలీసులు నడిరోడ్డుపై హంతకులను నడిపించినట్టు నడిపించారు..

## విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలి. విశ్రాంతి అధ్యాపకులు చెన్నారెడ్డి

బద్వేల్ నియోజకవర్గం
రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు బుధవారం నాడు కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సభ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి అధ్యాపకులు చెన్నారెడ్డి విచ్చేశారు ఈ సందర్భంగా వారు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలని స్నేహపూర్వక వాతావరణం లో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని మన మీద విశ్వాసం నమ్మకంతో విద్యను అభ్యసించి విజయం సాధించాలని క్రమశిక్షణతో మెలగాలని ఈ వీడ్కోలు అనేటువంటిది ప్రతి విద్యార్థికి కళాశాలలో తప్పనిసరి అని ఇక్కడ వీడ్కోలు పలికి మరొక కళాశాలకు ఉన్నత విద్యను అభ్యసించుటకు వెళ్లి మంచి ప్రావిణ్యత సంపాదించి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఈ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ కూడా కష్టపడి ఇష్టంతో చదివి మంచి మార్కులతో విజయం సాధించి మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇది పరీక్షల సమయం ప్రతి విద్యార్థి సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు సంసిద్ధమయి ఒత్తిడిని భయాన్ని దూరం చేసుకుని చక్కగా చదువుకొని పరీక్షలకు సంసిద్ధమై విజయం సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు డాన్సులు వేస్తూ కేరింతలతో ఉత్సాహాన్ని నింపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్ శారద గురు స్వప్న వీరలక్ష్మి లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## తగ్గనున్న రష్యా చమురు దిగుమతులు

ఈ ఏడాది జనవరిలో రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు క్షీణించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ దిగ్గజ రిలయన్స్ ఇండస్ట్రీస్ రష్యా చమురు డెలివరీలు ఉంటాయని అనుకోవట్లేదని ప్రకటన విడుదల చేయడమే ఇందుకు నేపథ్యం. దీంతో ఈ నెలలో చమురు దిగుమతులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇటీవల రిలయన్స్ సంస్థ రష్యా చమురును దిగుమతి చేసుకుంటోందని గ్లోబల్ మీడియా సంస్థ బ్లూమ్‌బర్గ్ కథనం తెలిపింది. సుమారు 22 లక్షల బ్యారెళ్ల రష్యా చమురు ఉన్న మూడు నౌకలు రిలయన్స్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీ వైపు వెళ్లాయని, జనవరిలో డెలివరీ అవుతాయని పేర్కొంది. దీనిపై స్పందించిన సంస్థ, అటువంటిదేమీ లేదని, తమపై తప్పుడు కథనాలు వెలువడుతున్నాయని, అసత్యాలతో సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంగళవారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. గడిచిన మూడు వారాల్లో జామ్‌నగర్ రిఫైనరీకి ఎలాంటి రష్యా నౌకలు రాలేదని, జనవరి నెలకు సంబంధించిన డెలివరీలను కూడా తిరస్కరించామని స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు వ్యవహారంలో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. సుంకాలను మరింత పెంచవచ్చని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో బ్లూమ్‌బర్గ్ కథనం వెలువడం రిలయన్స్ సంస్థ అధికారిక ప్రకటన ద్వారా స్పష్టత ఇచ్చింది.

## 2025లో 8 శాతం పెరిగిన వాహన రిటైల్ అమ్మకాలు

దేశీయ వాహన పరిశ్రమలో రిటైల్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘం ఫాడా ప్రకటనలో వెల్లడించింది. 2025లో దేశవ్యాప్తంగా మొత్తం 2,81,61,228 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యా యి. ఇది 2024లో అమ్ముడైన 2,61,45,445 యూనిట్లతో పోలిస్తే 7.71 శాతం అధికం. దీనికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0 సంస్కరణలు భారీ అమ్మకాలకు దోహదపడ్డాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) అభిప్రాయపడింది. మొత్తం అమ్మకాల్లో ప్యాసింజర్ కార్ల అమ్మకాలు 40,79,532 యూనిట్లతో 9.7 శాతం వృద్ధి చెందాయి. ఆ తర్వాత టూవీలర్ విభాగంలో 2,02,95,650 యూనిట్లు(7.24 శాతం వృద్ధి), త్రీ–వీలర్ రిటైల్ అమ్మకాలు 13,09,953 యూనిట్లు(7.21 శాతం వృద్ధి), కమర్షియల్ వాహనాల విభాగం 10,09,654 యూనిట్ల(6.71 శాతం వృద్ధి) విక్రయాలు నమోదయ్యాయి. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యక్ష పన్నుల ఉపశమనం, 2025 ఏడాది పొడవునా ఆర్‌బీఐ కీలక వడ్డీ రేట్ల కోత వంటి కీలక చర్యలు అమ్మకాలకు మద్దతిచ్చాయని ఫాడా అధ్యక్షుడు సీఎస్ విఘ్నేశ్వర్ అన్నారు. గతేడాది ప్యాసింజర్ వాహనాల విక్రయాలకు గ్రామీణ మార్కెట్ ఎక్కువ సహకారం అందించింది.

# 30 ఏళ్ళు టీడీపీ కూటమి ప్రభుత్వమే. ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):

దేశంలో ఏ పార్టీకి లేని గొప్ప క్యాడర్ తెలుగుదేశం పార్టీ సొంతం.దాకరపు కృష్ణ చేరిక చింతలపూడిలో పార్టీని బలోపేతం చేస్తుంది..రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నాం.చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో ప్రారంభం.పొగాకుకు ప్రత్యామ్నాయంవైపు రైతులు దృష్టి సారించాలి.రాష్ట్ర అభివృద్ధి కోసం 30 ఏళ్లు టీడీపీ ప్రభుత్వమే ఉండాలి.ఏలూరు, జిల్లా: కొత్త పాత కలయికతో గ్రూపులు లేకుండా అందరూ కలిసి పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెంకి చెందిన తపస్య విద్యాసంస్థల అధినేత దాకరపు కృష్ణ టీడీపీ పార్టీలో చేరిక కార్యక్రమం పట్టణంలోని స్థానిక సూర్య కళ్యాణ మండపంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ.. దేశంలోనే ఏ పార్టీకి లేని గొప్ప క్యాడర్ తెలుగుదేశం పార్టీ సొంతమని, పార్టీనే శాశ్వతమని, పదవులు శాశ్వతం కాదన్నారు. ప్రాజెక్టులన్నీ మూలాన పడేసి, పాసు పుస్తకాలపై నాటి సీఎం బొమ్మలు వేసుకుని వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రైతాంగానికి తీరని ద్రోహం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించి ఏ తప్పులు లేకుండా రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. పోలవరం కల వచ్చే ఏడాది జూన్ నాటికి నెరవేరుతుందని ఎంపీ స్పష్టం చేశారు. అదేవిధంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరలోనే మొదలు కానున్నాయని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీచేసారని తెలిపారు. జంగారెడ్డిగూడెం - ఏలూరు రోడ్డు పనులు మొదలయ్యాయని, త్వరలోనే కొత్త హైవే కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. ఇక్కడి మెట్ట ప్రాంత రైతులు పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ వంటి పంటలు సాగుచేయటానికి ప్రయత్నించాలని ఎంపీ సూచించారు. విమాన ఇంధనంగా పామాయిల్ ఉపయోగించే రోజులు త్వరలోనే రానున్నాయని, ఆయిల్ పామ్ రైతులకు మరింత మంచి రోజులు రానున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతున్న చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని, మంచి ప్రభుత్వాన్ని కనీసం 30 ఏళ్లు కొనసాగిస్తే రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుందనటంలో సందేహం లేదన్నారు. గుజరాత్ రాష్ట్రమే దీనికి ఉదాహరణ అన్నారు. తలపై ముద్దులు పెట్టి, కల్లబొల్లి కబుర్లు చెప్పి రాష్ట్రాన్ని ముంచేసే నాయకులను, అటువంటి పార్టీలను ప్రజలు నమ్మవద్దని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రోత్సాహంతోనే



జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించానన్నారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి చేరిక దాకరపు కృష్ణ కావడం సంతోషంగా ఉందన్నారు.టీడీపీలో చేరిన తపస్య విద్యాసంస్థల అధినేత దాకరపు కృష్ణ మాట్లాడుతూ.. తాను వ్యాపార, సేవా రంగాల్లో ఉన్నప్పటికీ తమ కుటుంబం మొదటి నుంచీ టీడీపీలోనే ఉందన్నారు. యువనేత నారా లోకేష్ గారి నాయకత్వం పట్ల ఆకర్షితమై పార్టీలో చేరుతున్నానన్నారు. పార్టీ సీనియర్ల సలహా సూచనల ప్రకారం నడుచుకుంటూ పార్టీ బలోపేతం కావడానికి తనవంతు కృషిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, మండల పార్టీ అధ్యకులు మాధవరావు, జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కిశోర్,

# వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ధ్వజం

**- ప్రాజెక్ట్ అనవసరం అనడం రాయలసీమకు వెన్నుపోటు..**
**- కూటమి ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్టు పనులైన మొదలుపెట్టారా..!**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమా శంకర్ శర్మ
(శుభోదయం న్యూస్)




మదనపల్లి -:- రాయలసీమ లిఫ్ట్ స్కీంపై మంత్రి నిమ్మల రామానాయుడి మాటలు ఆయన అవివేకానికి నిదర్శనమని, ఆ ప్రాజెక్టుపై మంత్రికి కనీస అవగాహన లేదని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ అనవసరం అనడమంటే అది రాయలసీమకు వెన్నుపోటు పొడవడమేనని ఆయన తేల్చి చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్టు పనులు జరగలేదని ఎస్వీ సతీష్ రెడ్డి ఆరోపించారు. రాయలసీమ ప్రాజెక్టులకు రూ.8 వేల కోట్లు ఖర్చు చేశామనడం పచ్చి అబద్ధమని చెప్పారు. కమిషన్ల కోసం పాత బిల్లులు చెల్లించి, ఆ పనులు తామే చేశామని చెప్పడం సిగ్గుచేటని చురకలంటించారు. నిజంగా అలా నిధులు ఖర్చు చేసి ఉంటే, ఆ దమ్ము ప్రభుత్వానికి ఉంటే పూర్తి వివరాలు బయట పెట్టాలని, అఖిలపక్షం ఏర్పాటు చేసి ఆ పనులు, ఖర్చుల వివరాలు చూపాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సాక్షిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ

**నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు ప్రచారం..**

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) లైనింగ్ పనులు తప్ప, ఏ ప్రాజెక్టు పనులూ జరగలేదు. అయినా తాము రాయలసీమ ప్రాజెక్టులపై రూ.8 వేల కోట్లు ఖర్చు చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆయన వ్యాఖ్యలు అత్యంత హేయమన్నారు. చివరకు రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం ప్రాంతాలకు నీరిచ్చే అవకాశం ఉన్నా, దాన్ని సీఎం చంద్రబాబు పట్టించుకోలేదని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అవసరం లేదన్న మంత్రి నిమ్మల రామానాయుడు మాటలు, ఆయన అవివేకానికి నిదర్శనమని రాయలసీమ అవసరాలు గుర్తించిన గత ప్రభుత్వం 2024లో దిగిపోయే వరకు రాయలసీమ లిఫ్ట్ స్కీం పనులు శరవేగంగా కొనసాగించిందని ఆ పనులకు రూ.795 కోట్ల బిల్లులు కూడా చెల్లించిందని కావాలంటే మంత్రి రామానాయుడు ఎంబుక్ లు తెప్పించుకునైనా చూడొచ్చని తాను రాయలసీమ ద్రోహి కాదని చంద్రబాబు నిరూపించుకోవాలని అందుకు కనీసం ఇప్పుడైనా ఆయన తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనపై వివరణ ఇవ్వాలన్నారు.

**2024 వరకు నిర్విరామంగా ప్రాజెక్టు పనులు..**

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై , ఏపీ సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమ లిఫ్ట్ స్కీంను ఆపేశారు. అంతే తప్ప మంత్రి రామానాయుడు ఆరోపిస్తున్నట్టు పనులేవీ 2020లో ఆగిపోలేదు. 2024లో మా ప్రభుత్వం దిగిపోయే వరకు ఆ స్కీం పనులు నిర్విరామంగా సాగాయి. మంత్రి ఒకసారి ఎం బుక్ (మెజర్‌మెంట్ బుక్) పరిశీలిస్తే, ఆయనకు అన్ని విషయాలు బోధ పడతాయి. అయినా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం దుర్మార్గమన్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు 85 శాతం మేర పనులు పూర్తయ్యాయి. కేవలం పంపులు బిగించడం మాత్రమే మిగిలి ఉందని ఎస్వీ సతీష్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆ ప్రాజెక్టుతో చంద్రబాబుకే లబ్ధి..**

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంస్థకు అవసరం లేని పనులు అప్పగించి బిల్లులు చెల్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపిస్తున్నారు. గాలేరు నగరి సుజల స్రవంతి (జీఎన్ఎస్ఎస్), హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) లింక్ పనులు రాయలసీమకు ఎంతో ఉపయోగకరం. మంత్రి వస్తే దాన్ని చూపడానికి మేము సిద్ధం. నిజానికి కుప్పంకు నీరు చేరాలంటే దాదాపు 620 కి.మీ వెళ్లాల్సి ఉంటుంది. అది చాలా కష్టసాధ్యమైన పని. కానీ నాడు సీఎం వైయస్ జగన్ చేపట్టిన జీఎన్ఎస్ఎస్ హెచ్ఎన్ఎస్ఎస్ లింక్ ప్రాజెక్టు పూర్తయితే కేవలం 120 కి.మీ మాత్రమే నీరు లిఫ్ట్ చేస్తే సరిపోతుంది. అదే కాకుండా 3.36 లక్షల ఎకరాలు చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల పరిధిలోని ఎత్తయిన ప్రాంతాలకు నీరు సులువుగా చేరిపోతుంది. అందుకే ఆ ప్రాజెక్టు కోసం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే రూ.1100 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. నిజానికి ఆ ప్రాజెక్టు పూరెత్తితే ఎక్కువ లబ్ధిపొందేది కూడా చంద్రబాబేనని ఎస్వీ సతీష్ రెడ్డి పేర్కొన్నారు.

**అవివేకంతో మంత్రి మాటలు..**

రాయలసీమకు లిఫ్ట్ అసవరం లేదన్న మంత్రి రామానాయుడు మాటలు ఆయన అవివేకానికి నిదర్శనమని ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎప్పుడైనా సమీక్ష చేసి ఉంటే ఆ మాట అనేవాడు కాదు. శ్రీశైలం రిజర్వాయర్‌లో 800 అడుగుల ఎత్తు నుంచే నీరు తోడేలా తెలంగాణలో అక్రమ ప్రాజెక్టులు కట్టి నీటిని తరలిస్తుంటే, ఇక్కడ రాయలసీమ రైతులు బతకొద్దా. వారికి రాయలసీమ లిఫ్ట్ స్కీం మినహా వేరే ప్రత్యామ్నాయం ఉందా అంటూ సతీష్ రెడ్డి ప్రశ్నించారు.

**రాయలసీమ లిఫ్ట్‌పై చంద్రబాబు కుట్ర..**

రాయలసీమ లిఫ్ట్ స్కీం పూర్తయితే జగన్ కు మంచి పేరొస్తుందన్న అక్కసుతో నాడు కూడా రేవంత్‌రెడ్డితో కలిసి చంద్రబాబు కుట్రలు చేశారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో కేసులు వేయించి పనులు అడ్డుకున్నాడు. నిజానికి ఆయనకు రాయలసీమపై చిత్తశుద్ధి ఉంటే, అలా అక్కడి ప్రజలకు మరణశాసనం రాసేవాడు కాదు. అదే దివంగత వైయస్ఆర్ దమ్మున్న నాయకుడు కాబట్టే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచి రాయలసీమ రైతులకు మేలు చేశారని ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# జాతీయస్థాయి జరిగే ఎడ్లపందేలకు యర్రగొండపాలెం ముస్తాబు

**పార్టీ రంగులతో పందేపు బండలు పార్టీ అధినేత ఫ్లెక్సీలతో ఆ ప్రదేశ మంత హంగులు ..**

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ
(శుభోదయం న్యూస్):



సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయిలో ఎడ్లపందేల పోటీలను యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహిస్తూ ఎడ్లపందేలు జరిగే ప్రదేశాన్ని సిద్ధం చెసిన విషయం తెలిసిందే యర్రగొండపాలెం పట్టణానికి దాపు పుల్లలచెరువు రోడ్డు నందుగల 7 ఎకారాల వెంచర్ లకు సంబందించిన స్దలంలో ఈ ఎడ్లపోటీలకు సన్నహాకం చెస్తున్నారు ఎద్దుల జతలు పోటీలు పడే స్దలం పూర్తిగా ముస్తాబు అయింది పందేపు బండలు ఒక్కొక్కటిగా పోటీ ప్రదేశానికి చెరుకుంటున్నాయి . ముఖ్యంగా 14 వతేదీ న జరిగే ఫైనల్ పోటీలలో పాల్గొనే సీనీయర్ ఎద్దులు ఆ పోటీలలో లాగే 2 టన్నుల 2 క్వింటాళ్ళ బండ ఒంగోలు ప్రాంతం నుంచి పోటీలు జరిగే యర్రగొండపాలెం పట్టణంలోని గౌంద్రుకు చేరింది , ఈ బండను ఎమ్మెల్యే ఎడ్లపందేల రాష్ట్ర కమీటి సభ్యులతో కలిసి పరీశీలించారు , ఆ బండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా రంగుతో బండకు రెండువైపులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పేరుతో ముస్తాబై వచ్చి చేరింది ఇంకా 11 వతేదీ జరిగే 2 పండ్ల విభాగపు పోటీలలో ఎద్దులు లాగే బండ , అదేవిధంగా 12వతేదీన 6 పండ్ల విభాగపు పోటీలలో లాగే ఎద్దుల బండ , 13 వతేదీన న్యూకేటగిరి ఎద్దుల పోటీలలో లాగే బండ రావాలసీ ఉందని అక్కడి నిర్వహకులు చెబుతున్నారు ఈ బండలన్ని పోటీ నియమ నిబందనల అనుసరంగా ఒంగోలు ప్రాంతంలో తయారు చెయించినట్లు నిర్వహక కమీటీ సభ్యులు తెలియజెస్తున్నారు , మైదానం ఇరువైపుల ప్రజలను ,ముఖ్యంగా రైతులను అహ్వానిస్తూ ఎమ్మెల్యే భారీకటౌట్లు వెలుస్తున్నాయి ఈ గ్రౌండు ముస్తాబుకు నాయకులు కార్యాకర్తలు అహోరాత్రులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.... పట్టణంలో వీధీవీధిన గోడపత్రికలు అదేవిధంగా బస్టాండ్ సెంటర్లలోని టీస్టాల్ల దగ్గర బడ్డి భంకుల దగ్గర ఎడ్లపందేల అహ్వానం కరపత్రాలు దర్శన మిస్తు కనపిస్తున్నాయి.పట్టణంలో ఇద్దరు ఒక చోట చేరి మాట్లాడు కుంటున్నరంటే అది జాతీయ స్దాయిలో జరిగే ఎడ్లపందేల పోటీలగురించి చర్చించుకోవాడం చూస్తున్నామని వైసీపీ వారు చెబుతున్నారు .ఈ పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్రస్దాయిలో వైసీపీకి చెందిన దిగ్గజ నాయకులు పాల్గొంటారని యర్రగొండపాలెం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలా రెడ్డి తెలిపారుద

## సామాజిక వేత్త దాకా కృష్ణ ఆహ్వానించిన కూటమి నాయకులు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం నూజివీడు కిషోర్ బాబు
(శుభోదయం న్యూస్):




జంగారెడ్డిగూడెం లో సామాజిక దాకారపు కృష్ణ, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి, చింతలపూడి ఎమ్మెల్యే రేషన్ కుమార్, వీరి సమక్షంలో దాకారపు కృష్ణ, కూటమీ ప్రభుత్వంలోనికి భారీ ర్యాలీతో, అఖండ సభతో ఆహ్వానించడం జరిగింది, అనంతరం ఎంపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకారం కృష్ణ సామాజిక వేత్త యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అని ఎలాంటి నాయకత్వం కూటమీ ప్రభుత్వానికి చాలా అవసరం ఉన్నాయి తెలియజేసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం దాకారపూ కృష్ణ, టీం 200 మంది తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, పెనుమర్తి రామ్ కుమార్, బొబ్బర రాజ్పాల్, చిలుకూరి శ్రీధర్, ముస్తఫా, దాకారపు కృష్ణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేశవత్ వెంకటరావు ఆధ్వర్యంలో సైకిల్ షెడ్డు ప్రారంభం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామంలో లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఎర్రంపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేశవత్ వెంకటరావు అన్నారు. చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దేశవత్ వెంకటరావు ఆధ్వర్యంలో ఎర్రంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన సైకిల్ షెడ్డు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్ వి వి ఎస్ పాపారావు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఎర్రంపల్లి లైన్స్ క్లబ్లో డిస్ట్రిక్ట్ గవర్నర్ అఫీషియల్ విజిట్లో భాగంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అప్పట్లో పంపిణీ చేశారు. ముందుగా లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పుష్పాలు ఉంచి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ ఎర్రంపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు క్లబ్ లోనే ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఆయన తెలిపారు. కొత్త సభ్యులను లైన్స్ క్లబ్ లో చేర్చి క్లబ్ అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ఎడవల్లి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థినికి 30 వేల రూపాయలు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంపల్లి లైన్స్ క్లబ్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రత్యేక గుర్తింపు పిన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంపల్లి లైన్స్ క్లబ్ సెక్రటరీ తుమ్మూరి జయమ్మ, జంగా చెన్నకేశవరెడ్డి, తుమ్మూరు సత్యనారాయణ రెడ్డి, నరసింహారావు, చిల్లపల్లి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైయస్ఆర్‌సీపీ పనిచేస్తోంది..

**ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ వైయస్ఆర్‌సీపీ మాత్రమే..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఏలూరు జిల్లాకు చెందిన జనసేన నాయకులు వైయస్ఆర్‌సీపీలో చేరారు. చింతలపూడి నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు బండారు గంగా సురేష్, ఆనెం సుభాష్, అలాగే పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన జడ్డు దామోదర్ లను వైయస్ జగన్ వైయస్ఆర్‌సీపీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైయస్ఆర్‌సీపీ పనిచేస్తోందని, ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ వైయస్ఆర్‌సీపీ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా గత ప్రభుత్వం ప్రజలకు పాదదర్శకంగా పాలన చేసింది. ఈ కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి 19 నెలలు కావొస్తున్నా ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఒక వాగ్దానాన్ని కూడా పూర్తిగా నెరవేర్చలేని అసమర్థ ప్రభుత్వంగా ప్రజల్లో నాటుక పోయింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలతో పాటు వచ్చే ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ గెలుపు కోసం మేమంతా పార్టీ క్యాడర్ తో కలిసి కృషి చేస్తాం. రాష్ట్ర ప్రజలంతా వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండుంటేనే బాగుంటుందంటున్నారు. దీన్ని బట్టి చూస్తే గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ప్రజలకు ఏ రకమైన పాలన అందించారో అర్థం చేసుకోవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేవలం వైసీపీ వాళ్ళను టార్గెట్ చేస్తూ చేయని నేరాలను వాళ్లపై మోపి పాలన సాగిస్తున్నారు. ఇది తప్పితే రాష్ట్రాభివృద్ధి పై ఎలాంటి శ్రద్ధ పెట్టడం లేదని పార్టీ కండువా కప్పుకున్న వాళ్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, చింతలపూడి వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ కంభం విజయరాజు, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకుడు జెట్టి గురునాధరావు, జంగారెడ్డిగూడెం వైయస్ఆర్‌సీపీ నేత బీవీఆర్ చౌదరి తదితర నాయకులు పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాద బాధితులకు తక్షణమే షాపుల నిర్మాణం చేపట్టాలి

**జీవీఎంసీ కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**

విశాఖ జిల్లా,
ప్రతినిధి - రవికుమార్(శుభోదయం న్యూస్) :

విశాఖ దక్షణ నియోజకవర్గంలోని 35వ వార్డులో ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగి న పూర్ణ మార్కెట్లో గత ఏడాది డిసెంబర్ 23న జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన 16 షాపుల బాధితులకు ఉపాధి కోల్పోకుండా తక్షణమే నూతన షాపుల నిర్మాణం చేపట్టాలని 35వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి విల్లూరి భాస్కరరావు కోరారు. ఈ మేరకు ఆయన జీవీఎంసీ కమిషనర్ను కలిసి వినతి పత్రం అందజేశారు. అగ్ని ప్రమాదం లో జీవనాధారం కోల్పోయిన వ్యాపారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆలస్యం లేకుండా షాపుల నిర్మాణం పూర్తి చేసి వారికి అప్పగించాలని కోరారు. అలాగే శ్రీహార్స్ జంక్షన్ పరిధిలోని రామకృష్ణ నగర్ వీధి రోడ్లు, రామాలయం ఎదురుగా ఉన్న రహదారులను అభివృద్ధి చేయాలని, ఇందుకోసం జీవీఎంసీ అభివృద్ధి నిధుల నుంచి సుమారు రూ.20 లక్షలు కేటా యించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని వినతి




పత్రంలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతుందని, బాధిత వ్యాపారులకు న్యాయం జరిగే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని విల్లూరి భాస్కరరావు తెలిపారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి. మాజీ ఎమ్మెల్యే కదిరి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్
(శుభోదయం న్యూస్):



గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి వైసీపీ పార్టీ ని బలోపేతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు.బుధవారం విశాఖపట్నం లోని వైసీపీ కేంద్రకార్యాల్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరశీలకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం రాబోయే 45 రోజుల పరిధిలో పార్టీ సంస్థాగత కమిటీ ల నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీ లు పూర్తి చేయాలన్నారు .సమర్థవంతమైన నాయకుల్ని ఎన్నుకోవాలని ఈ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత అవకాశాలు కలిపిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేసే అరాచక పాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని సూచించారు .ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే లు వాసుపల్లి గణేష్,టి. విజయకుమార్, సిహెచ్ వెంకటరామయ్య ఎమ్మెల్సీ కుంభ రవి,నియోజకవర్గ సమన్వయ కర్తలు టీఎస్ దేవన్ రెడ్డి,మొల్లి అప్పారావు, మజ్జి సిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీజీబీ మేనేజర్

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్
(శుభోదయం న్యూస్):



కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డి పామూరు పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని, డిపాజిట్ల ద్వారా నగదు జమ చేయాలని కోరారు. స్పందించిన దారపనేని ఖాతాదారుల కు మెరుగైన సేవలు అందించాలని, సకాలంలో రైతులకు పంట రుణాలు ఇచ్చే విధంగా చూడాలని దారపనేని పేర్కొన్నారు. అనంతరం కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యరశింగు రాయుడు మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డిని పట్టు వస్త్రంతో సన్మానించారు.

## కార్యకర్త కు అండగా వాసుపల్లి ఐదు వేలు ఆర్థిక సాయం

విశాఖ జిల్లా ప్రతినిధి -
రవికుమార్(శుభోదయం న్యూస్):

విశాఖ దక్షణ నియోజకవర్గంలో పేద ప్రజల ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. 39వ వార్డు శ్రీహర్స్ జంక్షన్ దగ్గర సీనియర్ కార్యకర్త మహమ్మద్ మెహబూబ్ బేగం చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భర్త సలీం కి ధైర్యం చెప్పి సొంత నిధులతో వాసుపల్లి గణేష్ కుమార్ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దక్షిణ వైసీపీ శ్రేణులకు, ప్రజలకు కష్టంలో తాను ఎప్పుడు అండగా ఉంటానని చెప్పారు.మెహబూబ్ బేగం అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆమె పార్టీలో ఉత్సాహంగా పనిచేసే వారిని గుర్తు చేశారు. బేగం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆత్మకు



శాంతి కలగాలని వాసుపల్లి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 39 వ వార్డు అధ్యక్షుడు ముజీఫ్ ఖాన్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బాజ్జి, వెంకటి చేపల అప్పారావు,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,అది లక్ష్మి, చేపల ప్రసాద్,తిట్టి కృష్ణ,మాలతీ ఈశ్వరి ఆరుగులరాజు అప్పలరాజు కాసుబాబు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి జగన్ చేసిన కృషి మరువలేనిది మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి





గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు
(శుభోదయం న్యూస్):

జగన్ పాలనలో మైనర్టీల సంక్షేమానికి ఆయన చేసిన కృషి మరువలేనిది మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు బుధవారం వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి చేరిన మైనార్టీ సోదరులు ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మైనార్టీలు కు ఎన్నో సంక్షేమ పథకాలను ఆయన అందించారు ముఖ్యంగా తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీల కోసం రెండు ఎకరాల భూమిని కబరస్తాన్ కోసం కేటాయించామని ఆయన గుర్తు చేశారు టిడిపి నుంచి వైసీపీలోకి చేరిన వారిలో ఉస్మాన్ మొహమ్మద్, హుస్సే న్ సలీం మోదిన్, షబ్బీర్ అబ్దుల్ మౌలాలి నూర్, లతీఫ్ మహమ్మద్ అలీ భాష మహమ్మద్ తదితరులు ఉన్నారు

## వైయస్ జగన్ మోహన్ రెడ్డి నీ కలిసిన బొమ్మనహాళ్ ఎంపీటీసీలు బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నిక అప్రజాస్వామికం



రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ -
బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ను కలిసిన అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ ఎంపీటీసీలు. ఇటీవల జరిగిన బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నిక సందర్భంగా అప్రజాస్వామికంగా టీడీపీ నేతలు వ్యవహరించిన తీరు, వైఎస్సార్సీపీ ఎంపీటీసీలపై దాడులు, దౌర్జన్యాలు, దౌర్జన్యంగా ఎంపీపీ కైవసం చేసుకున్న తీరును వైయస్ జగన్కు వివరించిన ఎంపీటీసీలు.స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా జరపాల్సిన ఎన్నికను ఇలా అప్రజాస్వామిక పద్ధతిలో గెలుపొందడం దారుణమని మండిపడ్డ వైయస్ జగన్, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్, హైకోర్టు దృష్టికి తీసుకెళదామని నేతలకు హామీ, ఎంపీపీ ఎన్నిక రోజు రాయదుర్గం వైఎస్సార్సీపీ ఇంఛార్జ్ మెట్టు గోవిందరెడ్డిపై జరిగిన దాడి వివరాలు ఆయన కుమారుడు విశ్వనాథ్ రెడ్డిని ఆరా తీసిన వైయస్ జగన్ ఈ సమావేశం నందు వైఎస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి, ఎంపీటీసీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు

## నూతనంగా ఐమాక్స్ రింగ్ పోల్స్ లైటింగ్

విశాఖ జిల్లా ప్రతినిధి
రవికుమార్(శుభోదయం న్యూస్):



విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో ఉన్న రామకృష్ణ జంక్షన్లో అలాగే ప్రధాన కుడలి జంక్షన్ లో కార్పొరేటర్ అభ్యర్థన మేరకు జీవీఎంసీ నగర మేయర్ కమిషనర్ సహకారంతో ఐమాక్స్ రింగ్ పోల్స్ లైటింగ్ నూతనంగా సుమారు 10ఏర్పాటు చేయడం జరిగినది కార్పొరేటర్ పనితీరుతో వార్డు లో ప్రధాన కుడలు అన్ని వెలుగులు విరజిముతో కాంతిలతో తేజీల్లుతున్నాయి అని వార్డు ప్రజలందరూ కూడా ఆనందం వ్యక్తం చేయడం జరిగినది కార్యక్రమంలో పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంటిపిల్లి వరలక్ష్మి తెలుగుదేశం పార్టీ 35 వ వార్డు తేలుగు మహిళా నాయకురాలు చరకశీ మణిమ్మ తెలుగుదేశశీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుని కలిసిన చాపాడు లక్ష్మీనారాయణ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం,
రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):



నూతన సంవత్సరం సందర్భంగా వైయస్సార్సీపి కడప జిల్లా ఆధ్యక్షులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి కడప మున్సిపల్ మేయర్ పాక సురేష్ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ గారిని, రాష్ట్ర కార్యదర్శి సంభుట్టు రూ ప్రసాద్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి , జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి మొదలైన వారు...

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై నరేష్

విడవలూరు మండలం,
స్టేట్ బ్యూరో కృష్ణమోహన్(శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా విడవలూరు మండల పరిధిలోని,రామతీర్థం పంచాయతీలో బుధవారం నాడు,విడవలూరు మండల ఎస్సై నరేష్ మత్స్యకార గ్రామాల క్రికెట్ టోర్నమెంట్ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఊటుకూరు, రామ తీర్థం, రామచంద్రాపురం పంచాయతీల లో, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఆటగాడు ఆడే ఆటను స్పోర్టీవ్ గా తీసుకోవాలని, గొడవలు లేకుండా సామరస్యంగా కలసిమెలసి ఆడుకోవాలని అన్నారు. ఆయా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు,ఈ క్రికెట్ టోర్నమెంటులో గెలిచి, వారి వారి గ్రామాలకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు రవీంద్ర, అడ్వకేట్ దాసరి ప్రసాద్, ఆయా గ్రామాల క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం,
జిల్లా ప్రతినిధి - రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):



నగరంలో జరిగే భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. బుధవారం ఉదయం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. గాదాలమ్మ నగర్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతల ను తనిఖీ చేశారు. ఆమోదించిన ప్లాన్కు అనుగుణంగా నిర్మించిన భవనాలకు మాత్రమే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(రా=రా) దరఖాస్తుల పరిష్కారానికిగానూ మోడల్ కాలనీ, తారకరామ నగర్, లాలాచెరువు ప్రాంతాలలో పర్యటించి అనుమతులు మంజూరు చేశారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఏసీపీలు కొండలరావు, శ్రీనివాసరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డా"రవి రామ్ కిరణ్ గోరంట్ల





రాజమహేంద్రవరం, జిల్లా ప్రతినిధి రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం...స్థానిక హుకుంపేట గ్రామ పంచాయతీ లో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం ఎమ్మార్వో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పట్టాదారు. పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డా"రవి రామ్ కిరణ్ గోరంట్ల పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం నియంత పాలనలో పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు ముద్రించడంతో రైతులు ఆందోళనగా గురయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష కృషితో రాష్ట్రం 18 నెలల్లోనే పెట్టుబడి సాధనలో అగ్రస్థానంలో నిలిచింది అని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు కానున్నాయని తెలియజేశారు. అనంతరం రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మత్సేటి శివ సత్య ప్రసాద్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ దుద్దుపూడి రమేష్, కో క్లస్టర్ బొప్పన నానాజీ, సొసైటి ప్రెసిడెంట్ బొప్పన శ్రీను, మార్కెట్ కమిటీ సభ్యులు హేమ బిందు, అల్లూరి నరసింహారావు,కోటిపల్లి చంద్రశేఖర్ శేఖర్, చక్రయ్య, పంచాయతీ కార్యదర్శి కాశి తదితరులు పాల్గొన్నారు...

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు - విజయ్ నాయక్

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రాజక్ట్ హెలిఫ్యా డ్ వద్ద రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వ రీ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులకు, క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకా రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - అవగాహన కార్యక్రమాలు

రాజమహేంద్రవరం, జిల్లా ప్రతినిధి - రాజేశ్వరరావు (శుభోదయం న్యూస్):



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం ( ఎన్.ఆర్.ఎస్.ఎం) 2026 కార్యక్రమాల్లో భాగంగా.. బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు ట్రాఫిక్ జంక్షన్ వద్ద రోడ్డు భద్రత అమలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు, సీట్‌బెల్ట్ ధరించకుండా కార్లు నడిపే డ్రైవర్లు, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడేవారు, అలాగే తప్పుడు రోడ్ లైన్లలో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను అతిక్రమించిన 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా లాలాచెరువు వద్దనున్న మున్సిపల్ హై స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం యొక్క అవసరం, ప్రాముఖ్యతను తెలియజేసేలా చైతన్య దూతలుగా మారాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి. హెచ్. సంపత్ కుమార్, ఎం. రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, జి. ప్రణీత్ కుమార్, పి.వి.వి.డి. సాయి కుమార్, మున్సిపల్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ అభ్యుదయ వాదులకు "ఆహ్వానం" ఆంధ్రుల భవిష్యత్ కోసం ఆంధ్ర మాత కన్నీరు పెడుతుంది మిత్రమా

రాజమహేంద్రవరం, జిల్లా ప్రతినిధి - రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):



రాజకీయ కాలుష్యానికి తావులేని నూతన ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ పేదరికం లేని సంపన్న రాష్ట్రం అని నిరూపిద్దాం.ఆలస్యం లేని మీ త్యాగాల కోసం ఈ మహోన్నత ఉద్యమంలో మీ భాగస్వామ్యం కోసం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఎదురు చూస్తుంది.రాజకీయ ఉజ్వల భవిష్యత్ కోసం ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతి కోసం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టి సామాజిక స్పృహ గల కార్యోన్ముకులను ఆహ్వానిస్తున్నాము.భారతదేశ చరిత్రలో న్యాయవాదులది, జర్నలిస్ట్ లది, యువతీ యువకులది విద్యావంతులైన మేధావులది ఎంతో కీలక పాత్ర వుందని గ్రహించి మరో స్వాతంత్ర్య పోరాట ఉద్యమంగా బావించి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరుచున్నాము.ఆంధ్రప్రదేశ్ లో గల 175 అసెంబ్లీ స్థానాలకు కో -ఆర్డినేటర్లు గాను 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు కన్వీనర్లు గాను ఆంధ్ర రాష్ట్రం లోగల 28 జిల్లాలకు అధ్యక్షులు /కార్యదర్శి లుగాను బాధ్యతలు నిర్వహించుటకు విజ్ఞులైన మీకు పిలుపు నిస్తున్నాము.ఆశక్తి గలవారు తమ తమ పూర్తి వివరములను పంపించగలరు.చిరునామా మేడా శ్రీనివాస్ ఎంఏ ఎల్ఎల్ ఎం(జర్నలిజం) వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ,డోర్ నెం: 12-11-113, ఆర్యాపురం అర్పిసి వీధి ,( ఆర్పిసి భవన్ ) రాజమండ్రి - 533104,తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ ,మొబైల్: 9248777222 జై ఆంధ్రప్రదేశ్ - సేవ్ ఆంధ్రప్రదేశ్..మేడా శ్రీనివాస్ ,రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..

## గ్రామపంచాయతీలోని రోడ్లకు ఇరువైపులా శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ

పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):



మండల కేంద్రమైన పాములపాడులో గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ తరపున ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపోదలను, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, ఆమె కుమారుడు మేకల. రాజశేఖర్ లు మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కే.జీ. రోడ్డుకు ఇరువైపులా, మరియు గ్రామంలోని ఇతర రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపోదలను, చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో తొలగించి, ట్రాక్టర్ల ద్వారా ఈ వేస్ట్ మెటీరియల్ ను డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు, మరియు గ్రామంలో శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మకు, ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ కు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ కు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్-ఎం.మహమ్మద్ బేగ్, ఫార్మసిస్టు- మూసా సలాం, హెల్త్ ఎడ్యుకేటర్- జి.మల్లికార్జున, యుడిసి- నారాయణదాసు, ఎంఎన్ఓ లు సి.హరికృష్ణ, యన్.పుల్లయ్య, తదితర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## దోర్నాల పట్టణంలో మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించిన గూడూరి ఎరిక్షన్ బాబు





దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):

మార్కాపురం జిల్లా దోర్నాల మండలం దోర్నాల పట్టణములో నూతన మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు. మరియు దోర్నాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణములో డాక్టర్స్ డార్మెంటరీ నిర్మాణం కోసం టెంకాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హారిక, దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ మాబు, మరియు అధికారులు ఎమ్మార్వో అశోక్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి శివ, మరియు దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు కూటమి నాయకులు, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూడు జిల్లాల మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సిఎస్పురం యూత్ ఫోర్స్.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):




సిఎస్పురం పట్టణంలో ఈనెల 11వ తేదీ నుంచి మూడు జిల్లాల మెగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు సిఎస్పురం యూత్ ఫోర్స్ ఒక ప్రకటనలో తెలియజేశారు మొదటి బహుమతి 75116 రూపాయలు కదిరి బాబురావు, రెండవ బహుమతి 40116 రూపాయలు బోయళ్ల నారాయణరెడ్డి, మూడవ బహుమతి 20116 రూపాయలు మన్నేపల్లి పెద్దన్న, నాలుగవ బహుమతి 15, 116 రూపాయలు క్రీడాకారులు క్రీడ అభిమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఎస్పురం యూత్ ఒక ప్రకటనలు తెలియజేశారు..

## గ్రామ దేవత దేవరలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం నియోజకవర్గం, రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):



బొమ్మనహాల్ మండలం శ్రీధరఘట్ట గ్రామం లో శ్రీ గ్రామదేవత మాత దేవమ్మ దేవతా దేవర మహోత్సవం ఘనంగా నిర్వహించారు నేడు గ్రామ దేవతకు అభిషేకం కుంకుమ అర్చన, గంగాభిషేకం,పుష్పార్చాన తదితర పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి,రాయదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి స్థానికులు మండల నాయకులతో పార్టీ శ్రేణులతో కలిసి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో స్థానికులు మండల కన్వీనర్ మండల ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు అనుబంధ విభగాల కమిటీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## రాయదుర్గం కోటముఖ ద్వారానికి మంచి రోజులు వచ్చాయి

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):



రాయదుర్గంలో శిథిలావస్థకు చేరుకున్న కోట ముఖ ద్వారనికి మంచి రోజులు వచ్చాయి పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జీర్ణోదరణ పనులు ప్రారంభమయ్యాయి కోట ముఖద్వారం జిర్ణోదరణ పనులకు ఇటీవలే 80 లక్షల రూపాయలు మంజూరు అయ్యింది ఈ నేపథ్యంలో కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాల జిస్ట్ డి ఎన్ బోయ్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ శివకుమార్, అసిస్టెంట్ సుప్రీంటెండెంట్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ (అనంతపురం) యోగేష్ నేడు కోట ముఖద్వారాన్ని పరిశీలించి తాత్కాలిక భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

## మీ భూమి మీ హక్కు లో రైతులకు పాసుపుస్తకాలను అందించిన తాసిల్దార్

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):



యర్రగొండపాలెం మండలం గంగాపాలెం గ్రామంలోని లాలాపురం రెవిన్యూ ఇలాఖాలో బుధవారం మీ భూమి మీ హక్కు' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తహసీల్దార్ మంజునాథరెడ్డి పాల్గొన్నారు. 1000 ఎకరాల భూమిని రీసర్వే చేసి పాసు పుస్తకాలను తయారు చేసారు , 100 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్ర పట్టాదారుని పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీటీసీ మాగూలూరి వెంకటేశ్వర్లు ఎంపిటీసీ నాగరాజు చలమయ్య తోట ఆనందరావు ఆవుల వేగయ్య విఅర్వో బాలేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రైతులు, అభిమానులు పాల్గొన్నారు.

# గంగపాలెం పాలెం ,నర్సాయిపాలెం లో పొలం పిలుస్తుంది రా

ఎర్రగొండపాలెం మండల,
రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):

యర్రగొండపాలెం మండలం గంగపాలెం ,నర్సాయిపాలెం లలో వ్యవసాయశాఖ వారి అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీమతి కే నీరజ పాల్గొన్నారు ... ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ, కాలానుగుణంగా పంటల మార్పిడి మరియు ప్రత్యామ్నాయ పంటలతోనే వ్యవసాయం లాభసాటిక మారుతుందని రైతులకు తెలియజేశారు. భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి ఎరువులు వాడాలని సౌడు భూములకు తప్పనిసరిగా జిప్సం వేసుకోవాలని సూచించారు. రైతులు పొగాకు సాగుని తగ్గించి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న మినుము సాగు చేయాలని పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు , కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చని తెలిపారు , రైతులతో



కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో మొక్కజొన్న పంటపరిశీలన చేశారు. మొక్కజొన్నలో కాండం తొలిచేపురుగు పేను బంక ఆశించినట్లుగా గమనించడం జరిగింది. నివారణకు సరియైన మందులను వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పోలవరం పర్యటనకు విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నియోజకవర్గ పలు సమస్యలపై వివరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్
(శుభోదయం న్యూస్):





ఏలూరు జిల్లా బుధవారం నాడు పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించటానికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి స్వాగతం పలుకుతూ నియోజవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు చింతలపూడి ,లింగపాలెం మండలాలను ఏలూరు రెవెన్యూ డివిజన్లో కలపాలని కోరారు చింతలపూడి నియోజకవర్గ ప్రజలు మూడు దశాబ్దాలుగా కోరుతున్న ఆర్టిసి బస్ డిపో ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరారు. తెలంగాణ సరిహద్దులో ఉన్న నియోజకవర్గాల కు శ్రీ శక్తి పథకం కింద మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని రోషన్ కుమార్ రిక్వెస్ట్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి కీ అందజేశారు

# దేవస్థాన ఖాళీ స్థలాల భారీ వేలం పాటలో మర్మమేమైనా దాగి ఉందా...???

పామూరు మండల,
రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):

శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో ఈనెల మూడవ తారీకున శ్రీయుత కమిషనర్, దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వులు మేరకు దేవస్థాన ఈ ఓ నరసింహులు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మదన వేణుగోపాల స్వామి, శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి వార్లకు హక్కు, అనుభవం కలిగిన ఖాళీ స్థలములకు వేలం పాటలు నిర్వహించగా దేవస్థానమునకు 65,90,000 రు సమకూరడం జరిగినదని అందరికీ విధితమే... దేవస్థాన కమిటీ వారు నిర్వహించిన పాటలకు అన్ని ఐటమ్ లకు కలిపి 25 నుంచి 30 లక్షలు వస్తాయని అంచనా వేసినారు.. పాటలో పాల్గొని దేవస్థాన స్థలాలను దక్కించుకున్న గుత్తే దారులు పాడిన రేటుకి పాటలో పాల్గొన్న మిగతా పాటదారులు, గ్రామ ప్రజలే కాకుండా దేవస్థాన కమిటీ వారే ఆశ్చర్యం వ్యక్తం చేసినారు.. ఇంత భారీ నగదుకు ఆ స్థలాలను దక్కించుకోవడం వెనక ఆంతర్యం ఏంటని గ్రామ ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు... దేవస్థాన ఖాళీ స్థలాలు దక్కించుకున్న గుత్తేదారులు ఆ ఖాళీ స్థలాలలో మొదటగా శాశ్వత నిర్మాణాలు చేపట్టి అక్కడి నుంచి 11 ఏళ్ళు కాదు 99 ఏళ్ళ వరకు కదలరని, ఈ దేవస్థాన ఈవో, కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు ఆ గుత్తేదారులు పాడిన పాట ప్రకారం నగదు చెల్లిస్తారని, ఆ తర్వాతి రోజుల్లో వచ్చే నూతన ప్రభుత్వం గానీ, ఉన్నత స్థాయి అధికారులను మేనేజ్మెంట్ చేసుకొని మాకు తెలియక




భారీ మొత్తంలో పాట పాడామని,ప్రస్తుతం నష్టపోతున్నామని అర్జీలు పెట్టుకొని పాడిన మొత్తములో నాలుగో భాగం గానీ అసలు లేకుండా గాని చేసుకుంటారని ఇక ఆ స్థలాల నుంచి వారిని ఎవరు కదలనివ్వలేరని పామూరు పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు... ఈ అనుమానాలన్నింటికీ ఇక కాలమే సమాధానం చెప్పాలి.. నిజమేంటో ఆ మధన వేణుగోపాలుడికే తెలియాలి...

# లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం







పిడుగురాళ్ల టౌన్,
రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):

లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సింగ్ గారి పిలుపు మేరకు మన లయన్స్ డిస్ట్రిక్ట్ 316- గవర్నర్ గారైన అ హరిప్రసాద్ గారి ప్రోత్సాహంతో హంగర్ ప్రోగ్రాం లో భాగంగా ఐదవ రోజు 7/1/2026 రోజు న లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్కాలర్ స్కూల్ ఎదురుగా ఉన్న "సాయి అనాధ ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం" నిర్వహించ డం జరిగినది ఈ అన్నదాన కార్యక్రమంలో వృద్ధులకు పేదవాళ్ళకి సుమారుగా 80 మందికి అన్నదానం చేయడం జరిగినది ఈరోజు అన్నదాత కొత్త కాశి విశ్వనాథం అన్నదాన కార్యక్రమం కొరకుతన వంతు సహాయాన్ని అందించినాడు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల "అధ్యక్షులు ఆవుల జనార్దన్ రావు" పల్నాడు జోన్ చైర్మన్ ౹ా అ: టంగుటూరి వెంకట సతీష్ ,పాస్టు ప్రెసిడెంట్ ౹ాఅ: గుండా నారాయణ రావు ౹ాఅ:కొత్త కాశీ విశ్వనాథం సిస్టల పట్టాభి ౹ాఅ: డి.వి వెంకటస్వామి గుండా రమేష్ ఆముదాల చిన్న గంగాధర్ రావు, మధుసూదనాచారి వేముల సత్యనారాయణ మొదలగు సభ్యులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కణేకల్లులో అవగాహనా సదస్సు కనేకల్ మండల

రిపోర్టర్, మాల్యం కిరణ్ కుమార్
(శుభోదయం న్యూస్):

జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం కణేకల్లు అంబేద్కర్ సర్కిల్ వద్ద మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై. విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యాలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం.వి.ఐ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి తీవ్రత, ప్రమాదాలు జరిగే విధానాలు మరియు మద్యం సేవించి ప్రమాదాలకు కారణమైతే ఎదుర్కోవాల్సిన జైలు శిక్షలు, చట్టపరమైన చర్యలపై కఠినంగా అవగాహన కల్పించారు.డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ నిర్లక్ష్య ధోరణుల వల్లనే దాదాపు 95 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అతివేగం కారణంగా ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న కణేకల్లు ఏఎస్ఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో తలకు మరియు ఇతర కీలక శరీర భాగాలకు గాయాలైతే వాటి చికిత్స



ఎంతో ఖర్చుతో కూడుకున్నదని తెలిపారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎంతోమంది వికలాంగులుగా మారకుండా, ప్రాణనష్టం తప్పించుకోవచ్చని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య(శుభోదయం న్యూస్):




మార్కాపురం జిల్లా దోర్నాల మండలం :07.01.2026 న దోర్నాల మండలం లోని ఎగువ చెర్లోపల్లి మరియు చిలకచర్ల గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంట ను సందర్శించి రైతులకు మొక్క జొన్న పంట లో ప్రస్తుతం జింక్ లోపం గమనించి రైతులకు చిల్లటెడ్ జింక్ 12 పర్సెంట్ 100 గ్రాములు ఎకరానికి పై పాటు గా పిచికారీ చేయాలనీ తెలిపారు. అలాగే భూసారా పరీక్షలు ఆధారంగా ఎరువుల యాజమాన్యం మరియు సూక్ష్మ పోసకాల యాజమాన్యం పాటించాలని తెలిపారు. అలాగే సాగు చేసిన ప్రతి పంట ఈ పంట నమోదు చేసుకోవాలని, డిమాండ్ ఉన్న పంట లను మాత్రమే సాగు చేయాలనీ తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా పంట లపై పురుగు మందులు మరియు నీటిలో కరిగే ఎరువులు పిచికారీ చేసుకోవాలని తద్వారా పెట్టు బడి తగ్గించు కోవచ్చు అలాగే కూలీల ఖర్చు తగ్గించు కోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో వి ఏ ఏ శివ నాయక్, ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే ప్రమాదాలు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజాబాబు

గుంతకల్లు ,ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇది గుర్తుంచుకుంటే ప్రమాదాలు బారిన పడే అవకాశాలు తగ్గుతాయని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలంరాజబాబు పేర్కొన్నారు మంగళవారం జాతీయ రోడ్డు వారోత్సవాలు సందర్భంగా స్థానిక శాస్త్ర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రమాదాల బారిన పడకుండా వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు లో వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని రోడ్డుకు ఎడమవైపునే వెళ్లాలని ఓవర్ టేక్ లేకుండా చూసుకోవాలన్నారు ముందుకు వెళ్లే వాహనాన్ని ఓవర్టేక్ చేస్తే ఎదురుగా వచ్చే వాహనం ఢీకొని ప్రమాదం ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్ ప్రిన్సిపాల్ రమణ అధ్యాపకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలియజేసిన జాతీయ కన్వీనర్ పొలిమేర హరికృష్ణ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లాకూటమి ప్రభుత్వం, పాలనా సౌలభ్యం కోసం, ప్రజలకు జిల్లా ముఖ్య కేంద్రాలు చేరువుగా ఉండేందుకు, చేపట్టిన జిల్లాల పునర్విభజనను స్వాగతిస్తూ.. సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలుపుతున్నట్లు.. అదే క్రమంలో ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం అసెంబ్లీ సీట్లు పెంపునకు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పొలిమేర హరికృష్ణ చెప్పారు. అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఏలూరు లోని ఒక ప్రైవేట్ హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాలలో ప్రతి పార్లమెంటు స్థానానికి రెండు అసెంబ్లీ సీట్లు చొప్పున, ఏపీలో 50, తెలంగాణలో 34 సీట్లు పెరగాల్సి ఉందన్నారు, నాటి ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ బన్వర్లాల్ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయడశీ కూడా జరిగిందని, కానీ వివిధ కారణాల వలన జరగకపోవడం దురదృష్టకరమన్నారు.దేశవ్యాప్తంగా జరిగే నియోజవర్గాల పునర్విభజన తో సంబంధం లేదని, ఏపీ చట్టంలో పేర్కొనబడిన విధంగా తెలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ సీట్లు పెంచాల్సి ఉందని, ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏపీ జనాభా 4కోట్ల, 93 లక్షల, 78 వేల 776 అయితే, పెరిగే అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 225 తో భాగిస్తే, ప్రతి నియోజకవర్గానికి 2, 19,461 జనాభా కలిగి ఉంటారని, ఇది విభజన చట్టంలో పేర్కొనబడిందని తెలిపారు. పునర్విభజన వలన ఎస్సీ ఎస్టీ సీట్లు మొత్తంగా 50 సీట్లకు చేరుతాయని, పునర్విభజన వలన ప్రస్తుత ఉన్న నియోజకవర్గాల భౌగోళిక స్వరూపలు మారి, నూతనమైన అసెంబ్లీ స్థానాలు ఏర్పడడంతో తెలుగు ప్రజలు ఎంతో సంతోషిస్తారన్నారు 12 సంవత్సరాలుగా అసెంబ్లీ సీట్లు, పెంచకపోవడం బాధాకరమని అన్నారు ఏపీ విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాలలో ఏర్పడిన ఎమ్మెల్సీ స్థానాలను ఈ రాష్ట్రాలలో ఉన్న రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు, 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో 225, తెలంగాణలో 153 సీట్లకు ఎన్నికలు జరిపించాలని హరికృష్ణ, సమితి నాయకులు డిమాండ్ చేశారు అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి 10వ వేడుకలు హైదరాబాద్, వైజాగ్, ఏలూరులో నిర్వహించినట్లు చెప్పారు తొలుత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాతీయ దళిత నాయకులు పలివెల చంటి, సమితి నాయకులు ఉండి నాగేశ్వరరావు పెనమలూరు రామారావు ఉప్పులూరి యువరాజ, దేవదాసు, బెంజిమెన్ పలువురు నాయకులు పాల్గొన్నారు

# గుటాలలో మంత్రి నాదెండ్ల కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి






ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్యే - చిర్రి

**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా పోలవరం పర్యటనలో భాగంగా బుధవారం పోలవరం నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గూటాల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, ప్రాంత సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పోలవరం నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా పోలవరం ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలపై మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అధిక సంఖ్యలో జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏవి, మొగళ్ళ హరిబాబు, అయ్యప్ప, మామిడిపల్లి స్వాతి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అధిక సంఖ్యలో జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఒక్కరోజు ముందుగానే ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు

**పోలవరం ప్రతినిధ(శుభోదయం న్యూస్):**

ముందుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అనంతరం కేక్ కట్ చేసి ఆప్యాయంగా చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. పోలవరం మండలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అధికారిక పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు విచ్చేసిన ముఖ్యమంత్రి కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి తో కలిసి పోలవరం ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమగ్రంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రాజెక్టు పురోగతి, సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశం అనంతరం గురువారం జరగనున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కేక్ కట్ చేసి ఆప్యాయంగా ముచ్చటించారు. ముఖ్యమంత్రి స్వయంగా ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యన్ యఫ్ యస్ యన్ యమ్ పల్స్ పంటల క్షేత్ర సందర్శన కార్యక్రమం





**పొదలకూరు మండలం**

**స్టేట్ రిపోర్టర్ కృష్ణమోహన్(శుభోదయం న్యూస్)**

నెల్లూరు జిల్లా పొదలకూరు మండల పరిధిలోని మొగళ్ళూరు,చిట్టెపల్లి మరియు ఇనుకుర్తి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. కె. కిరణ్ కుమార్ ,ఎస్. లోకేష్ బాబు ఆధ్వర్యంలో పంట సాగులోని యన్ యఫ్ యస్ యమ్ పప్పు జాతి పంటలు ఐన మినుము ,పచ్చిశనగ పంటను బుధవారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త,లోకేష్ బాబు మాట్లాడుతూ మినుము పంటలో బూడిద తెగుళ్ళు ను గుర్తించారు. ఈ తెగులు విత్తిన 30–35 రోజుల తర్వాత గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు, ముదురు ఆకులపై, బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగా కనపడి, అవి క్రమేణా పెద్దవై ఆకులపైన, క్రింది భాగాలకు మరియు కొమ్మలు, కాయలకు వ్యాపిస్తుంది. రబీ కాలంలో ఈ తెగులు వ్యాప్తి మరియు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బండెజిమ్ లేదా 1 గ్రా. థయోఫానేట్ మిథైల్ లేదా 1 మి.లీ. కెరాథీన్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా ప్రొపికొనజోల్ 1.0 మి.లీ. లేదా మైక్లోబుటానిల్ 1.0 గ్రా. లేదా డైఫెన్ కొనజోల్ 1.0 మి.లీ. కలిపి 10–15 రోజుల వ్యవధిలో రెండు సార్లు మందులు మార్చి పిచికారి చేయాలి.అదేవిదంగా పొగాకు లద్దె పురుగు నివారణకు : ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో క్రిమిసంహార మందులైన ఫ్లూబెండమైడ్ 40 మి.లీ. లేదా ఇండాక్సాకార్బ్ 200 మి.లీ. లేదా స్పైనోసాడ్ 70 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. చొప్పున కలిపి 10 నుండి 15 రోజుల వ్యవధిలో పూత, పిందె దశల్లో మందులు మార్చి మార్చి పిచికారి చేయాలి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.రాజ మోహన్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.గోవర్ధన్,ఉప్పు. ప్రతాప్,రత్నమ్మ ,హేమలత రైతులు కోవూరు మోహన్ గొర్ల.వెంకటేశ్వర్లు, ఆక్కెం వెంకటరామిరెడ్డి,వాకా. వంశీ ,ఛాంపియన్ రైతు సంఘపు. చిరంజీవి కూకటి. వెంకటేశ్వర్లు ఆకుల నారాయణరెడ్డి కంచం రెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలి.. టీఆర్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం సంజీవ్

**ధర్మారం :** వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్ఫీ) జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం సంజీవ్ కోరారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని ఆయన కోరారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీల కోసం సబ్ ప్లాన్ ను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసి తీరాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల సోషల్ మీడియా కన్వీనర్ ముత్తునూరి అంజి బాబు, భూపల్లి ప్రసాద్, ముత్యాల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంతో పాటు చింతలపూడి పనులు కూడా వేగవంతం చేస్తాం.ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- పోలవరం పనులు 2027 జూన్ కి పూర్తి.
- చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో ప్రారంభం.
- నేవీ ఆయుధ డిపో కొయ్యలగూడెంకి మార్పు
- ముఖ్యమంత్రి పోలవరం పర్యటనలో ఏలూరు ఎంపీ

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు, జిల్లా: పోలవరం ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లో 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టు కంపెనీని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం ముఖ్యమంత్రితో పాటు పోలవరం ప్రాజెక్టు సందర్శనలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు నడుస్తూ పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు పనులను 2027 జూన్ నాటికి పూర్తి చేస్తామని కాంట్రాక్టు కంపెనీ హామీ ఇచ్చిందన్నారు. కుడి, ఎడమ కాలువల కనెక్టివిటీ పనులను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను కూడా త్వరలో ప్రారంభించాలని మేఘా ఇంజనీరింగ్ సంస్థను ముఖ్యమంత్రి ఆదేశించారని ఎంపీ తెలిపారు. అదేవిధంగా నేవీ ఆయుధ డిపో ఏర్పాటు కోసం కొయ్యలగూడెం వద్ద స్థల సేకరణ కోసం త్వరలో ప్రజాభిప్రాయసేకరణ చేపడుతున్నట్లు స్పష్టం చేసిన ఎంపీ, ముఖ్యమంత్రి ఇస్తున్న ప్రాధాన్యతతో ఏలూరు జిల్లాకు అన్నీ మంచి రోజులు రానున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## అసలుకే నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అంటే ఏలూరు జిల్లా చింతలపూడిలో ఆకాశాన్ని దాటుతున్నాయి??

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్( శుభోదయం న్యూస్ ):**





ఏలూరు జిల్లా చింతలపూడి మండలం లో ఉన్నటువంటి కిరాణా షాపుల్లో, మార్ట్ లలో నిత్యవసర సరుకులు ఇష్టానుసారంగా అమ్ముతున్న దుకాణా దారులు. రేట్లు అదుపులో లేకుండా, వాళ్ల నిర్ణయించినా రెట్లకు ప్రజలు కొనుగోలు చేస్తున్నా పరిస్థితి చింతలపూడి లో ఉన్నటువంటి మార్ట్ లలో, మార్కెట్ రేటు కంటే,30,నుంచి 60 రూపాయలు అధిక ధరలు అమ్ముతున్న యజమానులు.చింతలపూడి లో ఉన్న ప్రతి దుకాణ షాప్ వద్ద నకిలీ వంట నూనెలు అమ్ముతున్నారని ఆరోపణలు.ప్రియ, నవీన, ఆలీ అనే రకరకాల పేర్లతో, అవే కాకుండా చింతలపూడిలో ఇతర పేర్లతో సన్ ఫ్లవర్ ఆయిల్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపణలు.910 గ్రాముల నూనె ప్యాకెట్ గాను 850 గ్రాముల నూనె ప్యాకెట్లు మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపణలు కందిపప్పు, పెసరపప్పు, శనగపిండి ,ధనియాలు, ఇలా పతి సరుకులు మీద కేజీకి 50 నుంచి 60 రూపాయల వరకు వ్యత్యాసాలు ఉన్నట్టు ప్రజలు గుర్తింపు, మీడియా నీ వద్దకు వచ్చినా కొందరు బాధితులు చింతలపూడి నుంచి సుమారుగా 30 కిలోమీటర్ల లో ఉన్నటువంటి గ్రామాలకు మినీ లారీలు, దోస్త్ ఆటోలు ద్వారా 10 లక్షల రూపాయలు సరుకు షాపులకు ఎలాంటి బిల్లులు లేకుండా పంపుతున్న పట్టించుకోని అధికారులు అని ఆరోపణలు. ఉన్నతాధికారులు పరిరక్షణ లేక దుకాణ యజమానులు ఎవరికి నచ్చినట్టు ఇష్టానుసారంగా రేట్లు అమ్ముతున్నారని చింతలపూడి గ్రామస్తులు ఆరోపణలు. ఉన్నతాధికారులు మరియు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పరిరక్షణ చేసి ప్రజలకు నిత్యవసర సరుకులు ధరలు అందుబాటులోకి తీసుకురావాలని నగరప్రజలు కోరుకుంటున్నారు.

## భూ చదును పనులను అడ్డుకున్న గ్రామస్తులు

**సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):**




సిద్ధవటం మండలం మాధవరం–1 పరిధిలోని పెద్దపల్లి రెవెన్యూ 937 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూములను యంత్రాలతో చదును చేస్తున్న పనులను బుధవారం ఆ గ్రామ ఎస్ కే ఆర్ నగర్ దళితులు అడ్డుకున్నారు. యంత్రాలతో పనులు చేస్తుండగా పనులు జరగనీయకుండా వారు నిలిపేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొన్నేళ్ల క్రిందట ఇక్కడ ఈ భూములపై అసైన్మెంట్ కమిటీ జరగగా తమకు కేటాయించారన్నారు. ఇటీవల ఈ భూములను జాతీయ రహదారుల పనుల పేరుతో చదును చేయగా తాము అడ్డుకొని ఆందోళన చేసామన్నారు. మళ్లీ యంత్రాలు పెట్టి చదును చేసే పనులు చేపట్టడం తగదన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు చొరవ తీసుకుని భూమి చదును పనులను అడ్డుకొని తమకు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వివాద స్థలం వద్దకు పోలీసులు చేరుకుని ఇరు వర్గాలకు సర్దిచెప్పారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దారు ఆకుల తిరుమల బాబును వివరణ కోరగా గ్రావెల్ తవ్వకాలకు ఎవరికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదన్నారు.




## సంతోష్ శోభన్, మానస వారణాసి 'కపుల్ ఫ్రెండ్లీ' థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది. అలా అనుకోకుండా కలిసిన ఈ ఇద్దరూ ఆ తర్వాత ఎలా ప్రేమలో పడతారు..? ఆ తర్వాత ఏం జరిగింది..? అనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ చెప్పకనే చెబుతోంది.
ల

## సమంత 'మా ఇంటి బంగారం' నుంచి సాలిడ్ అప్డేట్.. జనవరి 9న టీజర్ రిలీజ్‌కు రంగం సిద్ధం!

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా వెబ్ సిరీస్‌లపై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఆమె, 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్ట్‌లతో తన పరిధిని బాలీవుడ్, ఓటిటి వరకూ విస్తరించింది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కొత్త చాప్టర్ ప్రారంభించి, ప్రొడ్యూసర్‌గా కూడా అడుగులు వేసింది. తెలుగులో ఇటీవల 'శుభం' సినిమాలో చిన్న క్యామియోతో ప్రేక్షకులను పలకరించిన సమంత నుంచి, పూర్తి స్థాయి సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెర దించుతూ, సమంత నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'మా ఇంటి బంగారం' ఇప్పుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను చాలా కాలం క్రితమే ప్రారంభించారు. కానీ కొన్ని కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఇటీవల దర్శకురాలు నందిని రెడ్డితో కలిసి ఈ సినిమాను మళ్లీ పట్టాలెక్కించగా, ఇప్పుడు సమంత నుంచి అధికారికంగా సాలిడ్ అప్డేట్ వచ్చింది. తాజాగా విడుదలైన మాస్ పోస్టర్‌తో పాటు, ఈ సినిమా టీజర్ ను జనవరి 9న విడుదల చేయనున్నట్లు సమంత స్వయంగా ప్రకటించింది. ఈ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలకు భిన్నంగా, ఈ చిత్రంలో పూర్తిగా క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఈ సినిమాకు కథను సమంత మాజీ భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరు అందించడం విశేషం. అలాగే ఈ ప్రాజెక్ట్‌ను సమంత స్వయంగా తన బ్యానర్‌లో నిర్మించడంతో, 'మా ఇంటి బంగారం' ఆమెకు ఎంతో ప్రత్యేకమైన చిత్రంగా మారింది. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు కంటెంట్ పరంగా కూడా బలంగా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. సమంత కెరీర్‌లో ఇది మరో కీలకమైన మలుపుగా మారే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.మొత్తానికి, వెబ్ సిరీస్‌లతో గ్లోబల్ రీచ్ సాధించిన సమంత, ఇప్పుడు మళ్లీ తెలుగులో ఒక పవర్‌ఫుల్ థియేట్రికల్ ప్రాజెక్ట్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. జనవరి 9న విడుదలయ్యే టీజర్‌తో ఈ సినిమా పై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశముంది.






## పొంగల్ పోటీ.. పరాశక్తి కొత్త రిలీజ్ డేట్

సంక్రాంతి సినిమాల పోటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏడాది ముందుగానే కర్చీఫ్ వేయాల్సిందే. పొంగల్ బాక్సాఫీస్‌కు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. అందుకే స్టార్స్ అంతా సంక్రాంతి రిలీజ్‌కు సిద్ధంగా ఉంటారు. ఇప్పటికే టాలీవుడ్ నుంచి వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాల డేట్స్ ఖరారయ్యాయి. వీటిలో ది రాజాసాబ్ జనవరి 9న, మనశంకరవరప్రసాద్ గారు జనవరి 12న, భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న, నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు జనవరి 14న థియేటర్లలో సందడి చేయనున్నాయి. వీటికి తోడు కోలీవుడ్ సినిమాలు సైతం సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచాయి. అయితే కోలీవుడ్ స్టార్ శివ కార్తికేయన్, శ్రీలీల నటించిన పరాశక్తి కూడా పొంగల్‌కే రానుంది. ఇప్పటికే ఈ మూవీ రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. జనవరి 14న విడుదల చేస్తామని ఫిక్సయ్యారు. అయితే తాజాగా రిలీజ్ తేదీ విషయంలో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు మేకర్స్. జనవరి 10న టాలీవుడ్ సినిమాలేవీ రిలీజ్ లేకపోవడంతో ఆ రోజే పరాశక్తి విడుదల కానుందని ప్రకటించారు. దీంతో ది రాజాసాబ్ రిలీజైన మరుసటి రోజే పరాశక్తి థియేటర్లకు రానుంది. విపరీతమైన పోటీ ఉన్న పొంగల్ బాక్సాఫీస్ వద్ద పరాశక్తికి థియేటర్లు ఎంతవరకు దొరుకుతాయో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న దళపతి విజయ్ జన నాయగన్ జనవరి 9న విడుదల కానుంది. కాగా.. ఈ సినిమాకు సుధా కొంగర దర్శకత్వం వహించారు

## బాలకృష్ణ-బోయపాటి కాంబోలో తొలి ఫ్లాప్ ఎన్బీకే 111 ప్రాజెక్ట్‌పై ప్రభావం

టాలీవుడ్ స్టార్ హీరో బాలకృష్ణ చివరగా 'అఖండ 2' చిత్రంతో ప్రేక్షకులని పలకరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కగా, డిసెంబర్ 12న విడుదలైంది. బాలయ్య-బోయపాటి కాంబోతో గతంలో వచ్చిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు వరుస హిట్లు కొట్టగా, ఈసారి హ్యాట్రిక్ విఫలమైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదలైన తొలి రోజు నుంచి మూవీ నెగటివ్ టాక్ ఎదుర్కొంది. భారీ బడ్జెట్‌తో నిర్మితమైనప్పటికీ, ఫలితంగా రెండు కోట్లకుపైగా నష్టాలు రికార్డ్ అయ్యాయని సమాచారం. మొత్తం వ్యాపారం రూ.103 కోట్లు ఊహించినప్పటికీ, గ్రాస్ కలెక్షన్స్ సుమారు రూ.120 కోట్లు, షేర్ వసూలు రూ.70 కోట్లు మాత్రమే. దీని ప్రభావంతో బయ్యర్లు ఇప్పుడు దర్శకుడు బోయపాటిపై కాస్త ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తుంది. 'అఖండ 2' ఫలితం బాలయ్య తదుపరి సినిమాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న ఎన్బీకే 111 ప్రాజెక్ట్ హోల్డ్‌లో ఉంది. ఈ సినిమా పీరియాడికల్, హిస్టారికల్ యాక్షన్ కాన్సెప్ట్‌తో, బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తారని ప్రచారం. ఒక పాత్రలో రాజుగా, మరొక పాత్రలో యోధుడిగా కనిపించనున్నారు. అయితే 'అఖండ 2' పరాజయం కారణంగా సినిమా బడ్జెట్ తగ్గింపు, స్క్రిప్ట్ మార్పులు చేయడం ప్రారంభమైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నారు. పీరియడ్, హిస్టరీ ఎపిసోడ్స్‌ని తగ్గించి, రెగ్యులర్ కమర్షియల్ మూవీలా మార్చే దిశలో పని జరుగుతోందని తెలుస్తోంది. కథ ఫైనల్‌గా పూర్తైతే సినిమా షూటింగ్ కొనసాగుతుందని, లేదంటే ప్రాజెక్ట్ రద్దు అయ్యే అవకాశం కూడా ఉందని సమాచారం. బాలయ్య, గోపీచంద్ మలినేని కాంబోలో చివరగా వచ్చిన 'వీర సింహారెడ్డి' సక్సెస్ తర్వాత, 'ఎన్బీకే 111' కోసం భారీ ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది.



## ఇద్దరు పిల్లల తల్లిని.. ఈ జనరేషన్‌కు నచ్చకపోవచ్చు!

తక్కువకాలంలో స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోయిన్లలో శ్రీలీల ఒకరు. క్యూట్ ఫేస్‌తో, అమాయకపు చిరునవ్వుతో అందరినీ బుట్టలో వేసుకున్న ఈ బ్యూటీ టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా అంతటా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె హీరోయిన్‌గా నటించిన 'పరాశక్తి' మూవీ సంక్రాంతి పండక్కి (జనవరి 10న) విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓ ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది. తను ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్న విషయం గురించి తొలిసారి స్పందించింది. శ్రీలీల మాట్లాడుతూ.. పిల్లల ప్రస్తావన వస్తే నాకు మాటలు రావు. వాళ్లు నాతో ఉంటే బాగుండేదనిపిస్తుంది. నాతో కలిసుండకపోయినా నేను వారిని బాగా చూసుకుంటున్నాను. కిస్ (2019) అనే కన్నడ మూవీ సమయంలో దర్శకుడు నన్ను ఓ ఆశ్రమానికి తీసుకెళ్లాడు. అక్కడే ఈ పిల్లలు ఉండేవారు. మేము ఫోన్‌లో మాట్లాడేవాళ్లం. వీలు దొరికినప్పుడల్లా అక్కడికి వెళ్లేదాన్ని. కానీ, ఈ విషయాన్ని నేను చాలాకాలం రహస్యంగా ఉంచాను. అయితే ఆ ఆశ్రమం వాళ్లు దీన్ని గోప్యంగా ఉంచడం దేనికి? మీరు బయటకు చెప్తేనే మిమ్మల్ని చూసి ఇంకో నలుగురైనా ముందుకొస్తారు అన్నారు. నిజమే కదా అనిపించింది. నేనేదో గొప్ప చేశానని చెప్పడం లేదు కానీ జనాలు కూడా ఆ దిశగా ఆలోచిస్తే బాగుంటుంది. అయితే ఈ జనరేషన్‌కు నాలాంటివాళ్లు నచ్చకపోవచ్చు. నేను మంచి గర్ల్‌ఫ్రెండ్ కాకపోవచ్చేమో! అయినా సరే.. నా తల్లి నన్నెంతగా ప్రేమిస్తుందో.. అదే ప్రేమను ఆ పిల్లలకు పంచుతున్నాను అని చెప్పుకొచ్చింది. కాగా శ్రీలీల 2022లో గురు, శోభిత అని ఇద్దరు దివ్యాంగులను దత్తత తీసుకుంది. 2025లో తన బర్త్‌డేకు ముందు ఓ పసిపాపను దత్తత తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఆ చిన్నారి తన మేనకోడలు అని శ్రీలీల క్లారిటీ ఇచ్చింది.

